# SSC PUBLIC EXAMINATIONS, MARCH - 2013

## SOCIAL STUDIES (GEOGRAPHY & ECONOMICS)

## PAPER - II – PART - A

## PRINCIPLES OF VALUATION

## (TELUGU VERSION)

---

**GENERAL INSTRUCTIONS :**

1. *Social Studies being a content subject, language mistakes need not be penalized.*

2. *Any relevant point other than laid down in the principles may be valued and assessed.*

3. *If more than required questions are answered exceeding the limit in a section, all answers should be valued and the answers with maximum marks should be considered.*

4. *Awarding 1/4 mark should be avoided.*

5. *Border cases should be dealt with great care.*



http://apsocial.weebly.com/

Marks = 35

## SECTION – I

5 x 2 = 10 M

సూచనలు :– 1) ప్రతి గ్రూపు నుండి రెండింటికి తక్కువ గాకుండా ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

## Group - A

1. భారతదేశానికా పేరెలా వచ్చింది?

జ. 1. మన దేశంలోని వాయువ్య భాగంలోని సింధునది అంటే ఆంగ్లములో ఇండస్ పేరు మీదుగా ఈ దేశానికి 'ఇండియా' అనే పేరు వచ్చింది.

2. సింధునది వెంబడి నివసించే ప్రజలను 'ఇండోయి' లుగా ప్రాచీన కాలంలో గ్రీకులు గుర్తించారు.

3. తరువాత కాలంలో బ్రిటీష్ వారు దీనిని 'ఇండియా' గా పిలవడం ప్రారంభించారు.

4. పూర్వం ఈ దేశాన్ని పాలించిన భరతుని పేరు మీదుగా దీనికి భారతదేశం అనే పేరు వచ్చింది.

(ప్రతి పాయింటుకు $^1/_2$ మా)

$4 \times {}^1/_2 = 2$ మా



http://apsocial.weebly.com/

**2. శీతోష్ణస్థితి వర్గీకరణలో అనుసరించే రెండు ముఖ్య పద్ధతులేవి?**

జ. 1. కొప్పెన్ పద్ధతి

నెలసరి ఉష్ణోగ్రత, వర్షపాత విలువల ఆధారంగా కొప్పెన్ శీతోష్ణ స్థితిని వర్గీకరించాడు.

2. **థార్న్‌థ్వైట్ పద్ధతి :**

జల సంతులన భావన ఆధారంగా థార్న్‌థ్వైట్ శీతోష్ణస్థితిని వర్గీకరించాడు.

**(ప్రతి పాయింటుకు 1 మా)**

**2 × 1 = 2 మా**

**3. మృత్తికా క్రమక్షయం అనగానేమి? మృత్తికా క్రమక్షయ కారకాలేవి?**

జ. 1. మృత్తికల యొక్క పైపొర కొట్టుకు పోవడాన్నే మృత్తికా క్రమక్షయం అంటారు.

2. మృత్తికా క్రమక్షయ కారకాలు : ప్రవాహజలం, గాలి, మానవులు జంతువులు.

**( ప్రతి పాయింటుకు 1 మా)**

**2 × 1 = 2 మా**

**4. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో అధిక జనాభా పెరుగుదలకు గల ప్రధాన కారణాలేవి?**

జ 1. పంచవర్ష ప్రణాళికల ద్వారా నీటిపారుదల వసతులు అభివృద్ధిపరచి హరిత విప్లవం ద్వారా వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించడం తద్వారా కరువు కాటకాలు, వరదల పరిస్థితిని సమర్ధంగా అదుపు చేయడం వలన.



http://apsocial.weebly.com/ 

2. అభివృద్ధి చెందిన వైద్య పరిజ్ఞానం, అందుబాటులోకి తేవటం ద్వారా భయంకరమైన అంటు వ్యాధులను సమర్థంగా నియంత్రించటం వలన మరణాల రేటు గణనీయంగా తగ్గటం.

3. మరణాలరేటు తగ్గించినట్లుగా అధిక జననాలరేటును తగ్గించలేకపోవడం.

4. నిరక్షరాస్యత, పుత్రసంతానం కోసం నిరీక్షించడం, పెద్ద కుటుంబం, బాల్య వివాహాలు వంటి మత మరియు సాంఘిక పరమైన వైఖరి కారణంగా అధిక జననాల రేటు అంతగా తగ్గలేదు.

5. ప్రభుత్వం వారి కుటుంబ సంక్షేమ పథకాలు అంతగా విజయవంతం కాకపోవటంతో మరణాల రేటు తగ్గినంతగా జననాలరేటు తగ్గలేదు.

6. వ్యవసాయరంగంతోపాటు ద్వితీయ, తృతీయ వృత్తులకు సంబంధించిన రంగాలలో సాధించిన ప్రగతి వలన ఉద్యోగ అవకాశాలు విపరీతంగా పెరగడం వలన జననాల రేటు పెరిగింది.

( ఏవైనా 4 పాయింట్లు)

$4 \times {}^{1}/_{2}$ = 2 మా

## GROUP - B

5. మహల్వారీ పద్ధతి అనగానేమీ?

జ. 1. మహల్వారీ పద్ధతి బ్రిటిష్ పాలనలోని ఒక ముఖ్యమైన భూ ఒడంబడిక పద్ధతి. మహల్వారీ వ్యవస్థలో భూమి ఒక చిన్న కుటుంబాల సమూహానికి చెంది ఉంటుంది. ఈ కుటుంబాలు



http://apsocial.weebly.com/ 

సాధారణంగా ఆ ప్రాంతంలో అత్యంత శక్తివంతమైనవై ఉంటాయి. ప్రభుత్వానికి పన్ను కట్టవలసిన బాధ్యత వీరిదే.

2 మా

**6. ఉపాధిని పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను తెలపండి.**

జ. 1. గ్రామీణ పనుల కార్యక్రమం

2. సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థలు

3. చిన్న రైతుల అభివృద్ధి సంస్థలు

4. విద్యావంతులలో నిరుద్యోగాన్ని తగ్గించడానికి, పట్టణ నిరుద్యోగులకు ముఖ్యంగా విద్యావంతులయిన నిరుద్యోగుల కోసం నూతన కార్యక్రమాలను రూపొందించుకోవాలి.

**( ప్రతి పాయింటుకు $^1/_2$ మా) $4 \times {}^1/_2$ = 2 మా**

**7. వృత్తి వ్యవస్థ నిర్మాణానికి ఆధునికీకరణ మధ్యగల సంబంధం ఏమిటి?**

జ. 1. ఆధునికీకరణ వృత్తి వ్యవస్థా నిర్మాణంలో మార్పునకు దోహదం చేస్తుంది. జీవన ప్రమాణ పెరుగుదల, మార్కెట్ పరిరక్షణలపై ఆధునికీకరణ ప్రభావం కలిగిస్తుంది.

2. ఆర్థిక రంగంలో ద్వితీయ, తృతీయ రంగాలకు విధాన రూపకల్పనలో, గణనీయమైన పాత్రను కల్పించారు.

3. ద్వితీయ, తృతీయ రంగాలలో ఉపాధి కలిగి ఉండే జనాభా పెరుగుదల ఉపాంత పెరుగుదలనే సూచిస్తుంది. ఇది ఆధునికీకరణను, ఆర్థిక వ్యవస్థ మార్పులను తెలియ చేస్తుంది.



http://apsocial.weebly.com/

4. ఆధునికీకరణవల్ల ద్వితీయ, తృతీయ రంగాల వృత్తి వ్యవస్థ నిర్మాణలో పెరుగుదల సంభవిస్తుంది. తద్వారా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తుంది.

**( ప్రతి 4 పాయింట్లు 2 మా)**

**$4 \times {}^{1}/_{2}$ = 2 మా**

8. ఆర్థిక ప్రణాళిక అంటే ఏమిటి?

జ. 1. లక్ష్యసాధనకై ఎంపిక చేసిన లక్ష్యాల కేటాయింపుల, ప్రాధాన్యత మధ్య సమన్వయం.

2. నిర్ధిష్ట కాలపరిమితిలో లక్ష్యాల సాధనకు ఉపయోగించే వనరుల సమన్వయాన్ని ఆర్థిక ప్రణాళికగా నిర్వచించవచ్చు.

**( ప్రతి పాయింటుకు 1 మా)**

**$2 \times 1$ = 2 మా**

## SECTION - II

సూచనలు : 1. ఏవేని నాలుగు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. **$4 \times 1$ = 4 మా**

9. పశ్చిమంగా ప్రవహించే నదులేవి?

జ. పశ్చిమంగా ప్రవహించే నదులు, నర్మద, తపతి, మహి, సబర్మతి.

**ఏవైనా రెండు నదులు (1 మార్కు)**

10. పట క్రమక్షయం అనగా నేమి?

జ. విశాల ప్రాంతాల్లోని మృత్తికా తొడుగు కుండపోత వర్షాలకు, హఠాత్తు వరదలకు నేరుగా గుర్తైనపుడు పొరలు పొరలుగా కొట్టుకొని పోవడాన్ని పటక్రమక్షయం అంటారు.

11. భారత్‌లో గల ప్రధాన ఓడరేవుల పేర్లను వ్రాయుము.

జ. 1. మనదేశ పశ్చిమ తీరంలోని ఓడరేవులు : కాండ్లా, ముంబయి, మార్మగోవా, మంగళూరు, కొచ్చిన్, జవహర్‌లాల్ నెహ్రూ (నవశేవ).

2. తూర్పు తీరంలోని ఓడరేవులు : ట్యుటికోరన్, చెన్నై, విశాఖపట్నం, పారదీప్, హాల్దియా, కోల్‌కత్తా.

12. నగరీకరణ అనగానేమి?

జ. అధిక సంఖ్యలో పట్టణాల పెరుగుదలను పట్టణీకరణ లేదా నగరీకరణ అంటారు.

13. ఎస్.జి.ఎస్.వై. (SGSY)

జ. స్వర్ణజయంతి గ్రామ సమృద్ధి యోజన (Swarnayajayanthi Grama Samrudhi Yojana)

14. భారత ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడెవరు?

జ. భారత ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా.



http://apsocial.weebly.com/

## SECTION - III

4 × 4 = 16 మా

సూచనలు : 1. ఒక్కొక్క గ్రూపు నుండి రెండు ప్రశ్నల చొ॥న మొత్తం నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

2. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

**15. భారీ, మధ్యతరహా, చిన్న నీటిపారుదల పథకాల మధ్యగల భేదమేది ?**

జ.

| భారీ నీటిపారుదల పథకాలు | మధ్యతరహా నీటి పారుదల పథకాలు | చిన్న తరహా నీటిపారుదల పథకాలు |
|---|---|---|
| (1) 10000 హెక్టార్ల కంటే ఎక్కువ సాగుభూమికి నీటి పారుదల వసతిని కల్పించే పథకాన్ని భారీ నీటి పారుదల పథకము అంటారు. | (1) 2000 ల నుండి 10000 హెక్టార్ల సాగు భూమికి నీటిపారుదల వసతిని కల్పించే పథకాన్ని మధ్య తరహా నీటి పారుదల పథకము అంటారు. | (1) 2000 హెక్టార్ల వరకు సాగుభూమికి నీటి పారుదల వసతిని కల్పించే పథకాన్ని చిన్న తరహా నీటి పారుదల పథకము అంటారు. |
| (2) ఈ భారీ తరహా నీటి పారుదల పథకాలు పెద్ద నదులపై నిర్మించబడతాయి. | (2) మధ్య తరహా నీటి పారుదల పథకాలు నదులు మరియు ఉప నదులపై నిర్మించబడతాయి. | (3) భూగర్భ జలాలను వెలికితీయుట మరియు ఎత్తిపోతల పథకాలు చిన్న తరహా క్రిందకు వస్తాయి. |

**16. హరిత విప్లవము అనగానేమి? దాని ఉద్దేశ్యాలను వివరించండి.**

జ : 1. పంటల ఉత్పత్తి పెరుగుదలకై అధిక దిగుబడి రకాలను పెంచుట అభివృద్ధి చేయుటకోసం నిర్దిష్టమైన పంట మొక్కలను పెంచుట, అభివృద్ధి చేయడమే హరిత విప్లవము.



http://apsocial.weebly.com/

2. ఆహార కొరత, ఆకలి, పౌష్టికాహార లోపాలు వంటి సమస్యలను అధిగమించుట ద్వారా దేశంలో వ్యవసాయ రంగములో స్థూలంగా మార్పు తీసుకురావడమే హరిత విప్లవము యొక్క ప్రధాన లక్ష్యము.

3. దేశంలోని వ్యవసాయ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుటలోనూ, జీవన ప్రమాణాన్ని పెంచి, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పేదరికాన్ని తొలగించుటలోనూ, దేశ సంపూర్ణ ఆర్థికాభివృద్ధికి దోహదం చేయడానికి వ్యసాయ అడ్డంకులు తొలగించుటలోనూ ఈ నూతన వ్యవసాయ పద్ధతి సహాయపడగలదని ఆశించబడినది.

4. భారతదేశంలో ఎంపిక చేయబడిన పంటల సౌకర్యం చిరుధాన్యాలకు 1960వ సం॥లోనూ, గోధుమకు 1963-64వ సం॥లోనూ వరి పంటకు 1965వ సం॥లోనూ మొదలయింది. 1965-66 సంవత్సరము ఖరీఫ్ పంటకాలంలో సంకర వ్యవసాయం పూర్తిగా అమలు చేయబడింది.

**( ప్రతి పాయింటుకు 1 మా)**

**4 × 1 = 4 మా**

**17.** నౌకానిర్మాణ పరిశ్రమకు కావలసిన అనుకూల పరిస్థితులేవి? ప్రధాన నౌకానిర్మాణ కేంద్రాలేవి?

జ. భారీ ఇంజనీరింగ్ పరిశ్రమల్లో నౌకానిర్మాణం ఒకటి.

**1. అనుకూల పరిస్థితులు**

ఎ) నౌకాయానానికి అనుకూలంగా లోతైన నీరు

బి) సమీపంలో విశాలమైన సమతల భూభాగం

సి) ఇనుము-ఉక్కు, కలప వంటి ముడి పదార్థాల సామీప్యత

డి) మంచి నిపుణులైన చౌకగా లభించే శ్రామిక శక్తి.



http://apsocial.weebly.com/

**2. ప్రధాన నౌకా నిర్మాణ కేంద్రాలు**

ఎ) విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్

బి) కలకత్తాలోని గార్డెన్‌రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ లిమిటెడ్

సి) కొచ్చిన్‌లోని కొచ్చిన్ షిప్ యార్డ్

డి) ముంబాయిలోని మజగావ్ డాక్. ఇవిగాక పడవలు, స్టీమర్లు తయారీ, మరమ్మత్తులకు 15 కేంద్రాలు ఉన్నాయి.

**( ప్రతి పాయింటుకు $^1/_2$ మా)**

**$8 \times {}^1/_2 = 4$ మా**

**18. భారత దేశ ప్రధాన ఎగుమతులు, దిగుమతులేవి?**

జ. **1. ప్రధాన ఎగుమతులు**

ఎ) వ్యవసాయ మరియు సంబంధిత వస్తువులు.

బి) ఖనిజాలు, ధాతువులు, ఉత్పత్తులు

సి) ఉత్పాదిత వస్తువులు

డి) పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు మొ॥వి.

**2. ప్రధాన దిగుమతులు**

ఎ) పెట్రోలియం

బి) మెషిన్ టూల్స్

సి) ప్రాజెక్టులకు సంబంధించిన వస్తువులు

డి) రవాణా, విద్యుత్ మరియు యంత్ర పరికరాలు

**( ప్రతి పాయింటుకు $^1/_2$ మా)**

**$8 \times {}^1/_2 = 4$ మా**



http://apsocial.weebly.com/ 

# SECTION – III

## GROUP – B

**19. బ్రిటిష్ పరిపాలనా కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ లక్షణాలేమిటి ?**

జ. 1) భారతదేశ ఆర్థిక వనరులను, వస్తు సంపదను, ప్రాకృతిక అవాసాన్ని బ్రిటిష్ పాలకులు దోచుకోవడం నిరంతరాయంగా కొనసాగింది.

2) భారతదేశ స్థూల జాతీయాదాయానికి, జాతీయ సంపదకు శాశ్వత నష్టం కలిగింది.

3) మెరుగు పరచిన నీటి పారుదల వ్యవస్థల, క్రొత్తగా నిర్మించిన రవాణా సౌకర్యాలు పారిశ్రామిక రంగంలో పరిణామ ప్రక్రియలు దోపిడీ విధానంలో అంతర్భాగమే.

4) వ్యవసాయ వాణిజ్యీకరణ, వ్యవసాయ ఆధార పరిశ్రమలు అభివృద్ధి చెందాయి.

5) యంత్రాల ద్వారా తయారైన వస్తువులను బ్రిటిష్ వారు ఎగుమతి చేయడం వల్ల దేశీయ ఉత్పత్తులకు తీవ్ర పోటీ ఏర్పడింది.

6) వివక్షతతో కూడిన పన్నుల విధానం బ్రిటిష్ ఎగుమతులను ప్రోత్సహించి, దేశీయ వస్త్ర పరిశ్రమను ఇతర వృత్తుల మీద ఆధారపడిన పరిశ్రమలను అణగద్రొక్కింది.

7) ఈ విధానం వ్యవసాయంపై ఆధారపడ్డ పరిశ్రమల అభివృద్ధి వేగాన్ని తగ్గించడానికి, దేశీయ ఉత్పత్తుల విపారిశ్రామికీకరణకు తోడ్పడింది.

8) వాస్తవ తలసరి ఆదాయం విపరీతంగా పడిపోయింది. జీతాల స్థాయి తగ్గిపోయింది. నిరుద్యోగుల సంఖ్య పెరిగింది. వీటన్నింటితో పాటు మానవులు సృష్టించిన కొరతల వలన పేదరికం గణనీయంగా పెరిగింది.

ప్రతి పాయింటుకు $^1/_2$ మా.

$8 \times {}^1/_2 = 4$ మా


http://apsocial.weebly.com/

**20. విభిన్న ద్రోవ్యల్బణ భావనలను వివరించండి. భారతదేశానికి సంబంధించి నిర్మాణ సంబంధమైన ద్రవ్యోల్బణ భావనకు ఉపయోగముందో లేదో పరిశీలించండి.**

జ. సాధారణంగా రెండు రకాల ద్రవ్యోల్బణ పరిస్థితులు గుర్తించవచ్చును.

1. **డిమాండ్ పుల్ ద్రవ్యోల్బణం :**

   ప్రభుత్వ లేక ప్రైవేటు లేక రెండింటి పెట్టుబడి వ్యయం పెరగడం వల్ల మొత్తం డిమాండ్ నిరంతరాయంగా పెరిగినట్లయితే డిమాండ్ పుల్ ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. దీని ఫలితంగా సాధారణ ధరల స్థాయి పెరగవచ్చు.

2. **కాస్ట్ పుష్ ద్రవ్యోల్బణం :**

   వ్యయం పెరగడం వల్ల సాధారణ ధరల స్థాయి స్థిరంగా పెరిగినపుడు కాస్ట్ పుష్ ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. దీనికి ఉద్యోగులు హెచ్చు వాస్తవ వేతనాలను డిమాండ్ చేయడం కాని, యజమానులు తమ లాభాలను పెంచుకోవాలనుకోవడం కాని కారణం కావచ్చు. దిగుమతుల ధరల పెరుగుదల కూడా దానికి కారణం కావచ్చు.

3. అయితే భారతదేశ విషయంలోనూ ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల విషయంలోనూ కూడా బాగా సరిపోయే ద్రవ్యోల్బణ భావన నిర్మాణ సంబంధమైన ద్రవ్యోల్బణం.

4. ప్రాథమిక, ద్వితీయ రంగాల నడుమ పరస్పర సంబంధాలు, వివిధ రకాల వినిమయ సంబంధాలు సాధారణ ధరల స్థాయిని ఒక స్థిరమైన పద్ధతిలో పెంచడం వల్ల ద్రవ్యోల్బణం విజృంభిస్తుంది. ఇవి నిర్మాణాత్మక అంశాలు. అందువలన దీనిని నిర్మాణ సంబంధమైన ద్రవ్యోల్బణం అంటారు. అదృష్టవశాత్తు ఇంత వరకూ నిర్మాణ సంబంధమైన కారణాలకు చెందిన ద్రవ్యోల్బణ విజృంభణ భారతదేశంలో సంభవించలేదు.

**ప్రతి పాయింటుకు 1 మా**

**4 × 1 = 4 మా**



http://apsocial.weebly.com/

**21. ఏడవ, ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలలో భారత వ్యవసాయ రంగం పెరుగుదలను వివరించండి.**

జ. 1. భారతదేశంలో ప్రణాళికల ద్వారా వ్యవసాయ రంగానికి నూతనోత్సాహం వచ్చింది. ప్రణాళికల ప్రారంభం నుండి ఈనాటి వరకూ వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఉంటూనే ఉంది.

2. మొదటి ప్రణాళికలో (1951–1956) వ్యవసాయానికి, నీటిపారుదలకూ అత్యధిక ప్రాధాన్యం కల్పించారు.

3. ఏడవ ప్రణాళికలో (1985–1990) 39,770 కోట్ల రూపాయలను వ్యవసాయం, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి రంగాలకు కేటాయించారు. ఇది మొత్తం ప్రణాళికా వ్యయంలో 22 శాతం.

4. అదే విధంగా ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో (1992–1997) 93,680 కోట్ల రూపాయలు వ్యవసాయం, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి రంగాలకు కేటాయించారు. ఇది మొత్తం ప్రణాళికా వ్యయంలో 21.9 శాతం.

ప్రతి పాయింటుకు 1 మా.

4 × 1 = 4 మా

**22. భారతదేశంలో సాధారణ, నిర్దిష్ట ప్రణాళికల లక్ష్యాలను వివరించండి.**

జ. **(ఎ) సాధారణ లక్ష్యాలు :**

1. దేశంలో జాతీయాదాయాన్ని మెరుగుపరచి, జీవన ప్రమాణాన్ని పెంచడం.

2. మౌలిక, భారీ పరిశ్రమలకు ప్రాధాన్యాన్నివ్వడం ద్వారా పారిశ్రామికీకరణను వేగవంతం చేయడం.

3. ఉపాధి అవకాశాల వికాసం, విస్తరణలు.

4. ఆదాయ, సంపదల అసమానతలు తగ్గించి పంపిణీ న్యాయం చేకూర్చడం.

http://apsocial.weebly.com/

(బి) నిర్దిష్ట లక్ష్యాలు :

| | | |
|---|---|---|
| 1. | మొదటి పంచవర్ష ప్రణాళిక | – వ్యవసాయ రంగ ప్రాధాన్యత |
| 2. | రెండవ పంచవర్ష ప్రణాళిక | – పరిశ్రమలకు ప్రాధాన్యతనిచ్చి, భారీ పరిశ్రమలకు పెద్ద పీట వేశారు. |
| 3. | మూడవ పంచవర్ష ప్రణాళిక | – స్వయం సమృద్ధి సాధించుట. |
| 4. | నాలుగవ పంచవర్ష ప్రణాళిక | – 'గరీబీ హఠావో' అను నినాదంతో పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యత, న్యాయ సమ్మతమైన ఆర్థికాభివృద్ధి. |
| 5. | అయిదవ పంచవర్ష ప్రణాళిక | – పేదరిక నిర్మూలన, స్వయం సమృద్ధి |
| 6. | ఆరవ పంచవర్ష ప్రణాళిక | – పేదరిక నిర్మూలన, స్వయం సమృద్ధి |
| 7. | ఏడవ పంచవర్ష ప్రణాళిక | – ఆహారోత్పత్తి, ఉపాధి కల్పన, ఉత్పాదకతలు |
| 8. | ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక | – వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, ధరల నియంత్రణ, ఆహారంలో పోషక విలువలకు భద్రత కల్పించడం, త్రాగేనీరు, జనాభా నియంత్రణ, అవస్థాపనా రంగాలను ధృడపరచడం. |

2 మా



http://apsocial.weebly.com/

## SECTION – IV

**5 x 1 = 5 M**


సూచనలు :

23. మీకు ఇవ్వబడిన భారతదేశ పటంలో ఈ క్రింది వాటిని గుర్తించుము.

**Group - A**: 1) మహి నది 2) ఉత్తర రైల్వే ప్రధాన కార్యాలయం 3) తూర్పు కనుమలు 4) కొచ్చిన్ 5) డిగ్బాయ్

లేదా

**Group - B :** 1) గుజరాత్ రాజధాని 2) గోవా 3) ఆరావళి పర్వతాలు 4) హైదరాబాద్
5) చెన్నై నుండి కోల్‌కతా రైలు మార్గము






http://apsocial.weebly.com/

## PART - B

15 M

సూచనలు : 1. ప్రతి ప్రశ్నకు $^1/_2$ మార్కు

2. కొట్టివేసి వ్రాయడం, పైన దిద్దడం అంగీకరించబడదు.

1. ఈ క్రింది వాటికి సరియైన సమాధానమును ఎన్నుకొని ప్రక్కన గల కుండలీకరణములో వ్రాయండి.

$10 \times ^1/_2 = 5$ మా

| Q.No's | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **Answers** | **B** | **C** | **D** | **B** | **C** | **D** | **B** | **C** | **D** | **Add score** |

**Note :** 10వ బిట్ ప్రశ్నకు కొన్ని Text Books లో 25 లక్షలుగాను మరికొన్ని Text Books లో 35 లక్షలుగాను ఉండుటచే Add score ఇవ్వడమైనది.

II. క్రింది ఖాళీలను సరియైన పదములతో పూరింపుము $10 \times ^1/_2 = 5$ మా

11. ప్రత్తి
12. పాకిస్థాన్
13. జూన్
14. అవనాళికా
15. హుగ్లీ
16. 1961-66
17. 60.8 సం॥
18. ప్రాథమిక
19. 3, 5, 6వ ప్రణాళికలు
20. శ్రీ దువ్వూరి సుబ్బారావు

III. సరియైన సమాధానానికి సంబంధించిన అక్షరము కుండలీకరణంలో వ్రాసి జతపరచుము.

$10 \times ^1/_2 = 5$ మా

| Group A | | Group B | |
|---|---|---|---|
| 21. | C | 26 | C |
| 22. | F | 27 | D |
| 23. | A | 28 | E |
| 24. | E | 29 | B |
| 25 | B | 30 | A |



http://apsocial.weebly.com/